సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 29 | మార్చి | 2024 | పేజీలు : 10




## పోటీ నుండి తప్పుకున్న కడియం కావ్య

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



2 లో




- లెక్క చూపకపోతే చిక్కులే
- కోడ్ ఉల్లంఘిస్తే తప్పదు కొరడా
- సమస్మాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

హనుమకొండ సూర్య ప్రతినిధి , మార్చి 28, మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిబంధనలు పక్కాగా అమలు చేయడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గా పరిధిలో 24 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిఘా పట్టిష్టం చేశారు. పోలీస కమిషనర్, ఎస్పీలు నిరంతరం చెక్ పోస్టులను పర్యవేక్షిస్తున్నారు. తరుచూ తనిఖీ చేస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు మిగతా 2లో..

- అందుబాటులోకి చెక్ పోస్టులు
- తరలి రానున్న కేంద్ర బలగాలు
- ఏ మాత్రం తేడా వచ్చినా చిక్కుల్లో పడినట్లే

## త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం

రాహుల్ గాంధీని ప్రధాని చెయ్యడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

రాష్ట్ర మంత్రి సీతక్క



2 లో

## పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

మల్టీ జోన్ -1 ఐజీ ఏ. వి రంగనాథ్

జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష




2 లో

## ఘనంగా శ్రీ నాగులమ్మ సుంకు పండగ

- ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా పూజలు
- గండో్రే గుట్ట వద్ద వనదేవతకు ప్రత్యేక పూజలు
- అలరించిన ఆదివాసీ థింసా నృత్యాలు

మంగపేట, మార్చి 28, సూర్య(మేజర్ న్యూస్): మంగ పేట మండలం వాగొడ్డు గూడెం గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ నాగులమ్మ మణి రూపం లో కొలువున్న గండో్రే గుట్ట ప్రాంతానికి చేరు కున్న పూజారులు అమ్మవారికి సంబంధించిన పడ (గుహ) వద్ద పసుపు కుంకుమ లతో అలంకరించి పూజ లు చేశారు. అనంతరం పాలయిగూడెం వద్ద ఉన్న గోదావరి నదికి డోలు వాయిద్యాల నడుమ శ్రీ నాగుల మ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలను తీసుకు వెళ్లి గోదావరి నది ప్రవహించే అంచున ఏడు జలకం బావులను(చెలిమె) లను ఏర్పరిచి పసుపు కుంకుమ మరియు వివిధ పుష్పాలతో పూజారులు పూజలు నిర్వహించారు. రాత్రి అమ్మవారికి సంబంధిం చిన ఏల్పుల యొక్క డాలు గుడ్డకు మిగతా 8లో..



# పోటీ నుండి తప్పుకున్న కడియం కావ్య

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



హనుమకొండ సూర్య ప్రతినిధి మార్చి 28, మేజర్ న్యూస్: ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంచలన పరిణామం చోటు చేసుకున్నది. వరంగల్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన కడియం కావ్య గురువారం రాత్రి తాను పోటీ నుండి తప్పుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులపై వస్తున్న అవినీతి ఆరోపణలు, భూకబ్జాలతో పాటు లిక్కర్ కుంబకోణంలో కవిత పాత్ర, ఫోన్ ట్యాపింగ్ తదితర వ్యవహారాలలో బీఆర్ఎస్ నాయకుల అధినేతల పాత్రతో తాను ఆందోళన చెంది పోటీ నుండి విరమించుకుంటున్నట్లు తెలిపారు. తనకు వరంగల్ పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చిన కేసిఆర్ కు దన్యవాదాలు తెలిపారు. కాగా కడియం కావ్య కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయవచ్చునని ప్రచారం జరుగుతుంది. కడియం కావ్య లేదా కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరి ఎంపీగా పోటీ చేయవచ్చునని బావిస్తున్నారు.. ఒకవేళ కడియం కావ్య కాంగ్రెస్ నుండి ఎంపీగా పోటీ చేస్తే కడియం శ్రీహరిని రాష్ట్ర ప్రభుత్వం లో క్యాబినెట్ లోకి తీసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.. మొత్తానికి రాష్ట్ర రాజకీయాలలో ఈ పరిణామం పెను సంచలనంగా పరిణమించింది.

# పక్కాగా నిఘా...

మొదటి పేజీ తరువాయి..

పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. అక్రమంగా మద్యం, నగదు వివిధ ప్రాంతాలకు చేరకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిం చేందుకు పోలీసులు రంగం సిద్ధం చేసుకుం టున్నారు. రెవెన్యూ శాఖను సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక ప్రాం తాలను గుర్తిస్తూ తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారిం చారు. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ఎక్కడి కక్కడ అకస్మిక తనిఖీలు నిర్వహిం చడం ఎన్నికల వేళ పరిపాటే. అయితే ఎన్నికల కోడ్ పోటీలో ఉన్న అభ్యర్థులనే కాదు సామాన్యులను కూడా ఇరకాటంలోకి నెట్టేయనుంది. భూముల క్రయ, విక్రయాలు, బంగారం కొనుగోళ్లలో అజాగ్రత్తగా వ్యవహరిం చినా చిక్కుల్లో పడినట్లే.

### నిఘా పటిష్టం....

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత ప్రధానంగా పోలీసు అధికారులు వరంగల్, మహ బూబాబాద్ పార్ల మెంట్ నియోజ కవర్గాల పరిధిలో 24 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిఘా పటిష్టం చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 10, ములుగు జిల్లాలో 4, జయశం కర్ జిల్లాలోఓ 3, మహ బూబాబాద్ జిల్లాలో 7 తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24 గంటలు విధుల్లో ఉంటున్నారు. సివిల్ పోలీస్ అధికారుల కు కేంద్ర బలగాలు సహకరిస్తున్నాయి. పోలీసు కమిషనర్, ఎస్పీలు నిరంతరం చెక్ పోస్టులను పర్యవేక్షిస్తున్నారు. చెక్ పోస్టుల వద్ద విధుల్లో ఉన్న అధికారులు భారీ ఎత్తున నగదు బంగారం తరలిస్తుంటే వాటిని స్వాధీనం చేసుకొని ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తున్నారు.

### లెక్క చూపకపోతే ....

లెక్క చూపకపోతే చిక్కులే. ఎన్నికల నిబంధనల మేరకు 50 వేలకు మించి నగదు తీసుకెళ్లడానికి వీల్లేదు. ఒక వేళ అంతకు మించి నగదు ఉంటే దానికి సంబంధించిన ఆధారాలు, పత్రాలు వెంట తీసుకెళ్లాలి. ప్రస్తుతం రైతులు తాము పండించిన పంటను మార్కెట్ కు తరలించి విక్రయించగా వచ్చిన డబ్బును తీసు కెళ్లుతారు, వ్యాపారులు సరుకుల కొనుగోలు , బకాయిల వసూలు చేసిన డబ్బు ఇతర అవసరాల కోసం పెద్ద మొత్తంలో డబ్బు తీసుకెళ్లాంటారు. అదే విధంగా ప్రస్తుతం పెళ్లిళ్ల కూడా ఎక్కువగా ఉన్నాయి. ఈ సందర్భంగా నగలు , దుస్తులు , ఇతర కొనుగోలుకు డబ్బుల తో వెళ్తుంటారు. పోలీసుల తనిఖీ సందర్భంగా వాటికి సంబంధించిన పత్రాలను చూపించాల్సి ఉంటుంది. పోలీసులు ఆ ఆధారాలతో సంతృప్తి చెందకుంటే వాటిని స్వాధీనం చేసుకొని ఆదాయ పన్ను శాఖ కు అప్పగిస్తారు.. అక్కడ ఆధారాలు చూపించి వాటిని తీసుకోవాల్సి ఉంటుంది.

### తరలి రానున్న కేంద్ర బలగాలు...

జిల్లా పోలీసులకు తోడు కేంద్ర బలగాలు కూడా రంగంలోకి దిగుతున్నాయి. ప్రస్తుతం సీఆర్పీఎఫ్ సిబ్బంది వరంగల్ కు 400 మంది , మహబూబాబాద్ కు 90, భూపాలపల్లికి రెండు బృందాలకు చెందిన వారు వచ్చారు. వీరి జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో కవాతు నిర్వహిస్తున్నారు. పోలింగ్ సమయం నాటికి ఉమ్మడి జిల్లాకు మరిన్ని కంపెనీల బలగాలు రానున్నాయి. అంతేకాకుండా సమస్మాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నా రు. ఇప్పటికే రెవెన్యూ శాఖతో కలిసి ఆ కేంద్రాలను గుర్తించారు. 2019 లోక్ సభ ఎన్నికల సమయంలో వరంగల్ పరిధిలో 310, మహబూబా బాద్ పరిధిలో 250 వరకు సమస్మాత్మక గ్రామలుండేవి. ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో భూపాలపల్లి, ములుగు , ఇల్లందు, భద్రాచలం, పినపాక అసెంబ్లీ సెగ్మెంట్లలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుండడంతో పోలీసులు వాటి పై ప్రత్యేక నిఘా పెట్టారు. సమస్మాత్మక కేంద్రాల వద్ద స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాల సేవల్ని వినియోగించుకోనున్నారు.

# పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి



**ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సిబ్బంది సమిష్టి కృషి చేయాలి**

**ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలి**

**ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి**

**మల్టీ జోన్ -1 ఐజీ ఏ. వి రంగనాథ్**

**జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 28 మేజర్ న్యూస్: ప్రజలకు పోలీసు అధికారులు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగినప్పుడే పోలీసులు ప్రజల మన్ననలు పొందుతారని మల్టీ జోన్ -1 ఐజి ఏ.వి రంగనాథ్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాల యంలో ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పోలీసు అధికారులతో లోక్ సభ ఎన్నికలతో పాటు, నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్పి కిరణ్ ఖరే భూపాలపల్లి జిల్లా భౌగోళిక పరిస్థితి అసెంబ్లీ నియోజకవర్గాలు పార్లమెంటు నియోజకవర్గ పరిధి, పోలింగ్ లోకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, జిల్లాలో ఉన్న ఓటర్లు, ఎన్నికల సందర్భంగా సెక్యూరిటీ ప్లాన్ తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐజి వివ రించారు. అనంతరం ఐజి ఏ.వి రంగనాథ్ మాట్లాడుతూ,లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమిష్టిగా సమర్ధవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేఖ చర్యలకు దిగితే కఠినంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించారు. అలాగే క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వ హించాలని ఐజి పేర్కొన్నారు.విధినిర్వహణలోఅలసత్వం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్స్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని, ల్యాండ్ కేసులు, సివిల్ కేసులలో, ఎస్ఓపి ప్రకారం పా రదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు.ఓల్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి త్వరగా డిస్పోజల్ చే యాలన్నారు లాంగ్ పెండింగ్ కేసులపై రివ్యూ నిర్వహించి సంబం ధిత అధికారులకు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పీ నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సీఐలు, నరేష్ కుమార్, మల్లేష్, రాజేశ్వ రావు, నాగార్జున రావు, వసంత్ కుమార్, రామకృష్ణ, రవీందర్, రిజర్వు, ఇన్స్పెక్టర్ లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, జిల్లా పరిధిలోని ఎస్ఐ లు పాల్గొన్నారు.



# త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం

**రాహుల్ గాంధీ నీ ప్రధాని చెయ్యడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి**

**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంఖా మోగించడం ఖాయం**

**100 రోజుల్లోనే 6 గ్యారంటీ లు అమలు చేశాం : రాష్ట్ర మంత్రి సీతక్క**

ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 28 (మేజర్ న్యూస్): రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీతక్క పిలుపునిచ్చారు. గురువారం ములుగు పట్టణ కేంద్రములో జరిగిన కాంగ్రెస్ పార్టీ ములుగు మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి సీతక్క. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కేంద్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అటవీ హక్కుల చట్టం ఆహారభద్రత, ఉపాధి హామీ, సమాచార హక్కు, విద్య హక్కు చట్టాలు తిసుకచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. పేదలకు ఏడు విడుతలుగా భూపంపిణీ చేశామని ఇప్పుడు ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక నల్లా చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ వేసి వాళ్ళ అప్పులు మాఫీ చేసిందని ప్రతి ఒక్క కుటుంబములో 15 లక్షల రూపాయలు వేస్తానని మోసం చేసిన నీచమైన చరిత్ర బిజెపి పార్టీ, మోడీ ప్రభుత్వానిది అని అన్నారు. ఉద్యోగాలు కల్పించకుండా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిన బిజెపి కి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. 100 ఏనుగుల తిన్న రాబందు ఒక్క గాలి వానతో కుప్పకులినట్లు 10 యేండ్లు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ ప్రజలు ఇచ్చిన తీర్పుతో బిఆర్ఎస్ నాయకులు మా ప్రభుత్వం పై అసత్యాలు మాట్లాడటం సిగ్గు చేటని మంత్రి సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కష్ట పడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడే బాధ్యత నేను తీసుకుంటానని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, ములుగు మండల క్లస్టర్ ఇంఛార్జిలు గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల స్కూల్ యూనిఫారమ్స్ సిద్ధం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ

ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 28 (మేజర్ న్యూస్): 2024-25 విద్యా సంవత్సరం జూన్ 1వ తేదీ లోపు పాఠశాలల ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ, డిఆర్డిఓ పిడి శ్రీనివాస్ కుమార్ తో కలిసి పాఠశాలల ఏకరూప దుస్తుల తయారీపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల ఏకరూప దుస్తుల కుట్టుకూలీ ములుగు జిల్లాలోని 9 మండలా లలో ప్రతి మండలాన్ని ఒక యూనిట్ గా ఏర్పాటు చేసి పాఠశాలలను మండల సమాఖ్య, గ్రామైక్య సంఘులు , స్వయం సహాయక సంఘాల లోని మహిళా సభ్యులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. కేటాయించిన సభ్యులు స్థానిక ఎంపీడీవో, ఏపీఎం, ఎంఈఓ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తుల కొలతలను ఏప్రిల్ రెండవ తేదీ లోపు పూర్తి చేసి వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ ఒకటవ తేదీ వరకు ఎకరూప దుస్తుల తయారీ పూర్తి






చేయాలని అన్నారు. అనంతరం డిఆర్డిఓ పిడి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా 3,894 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, 62,402 ఏకరూప దుస్తులు అవసరం అవుతాయని వాటిని సిద్ధం చేసే బాధ్యత మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ అదనపు పీడిలు వెంకటనారాయణ (ఈజీఎస్), బాలస్వామి (సేర్ప్), డిపిఎం సతీష్ ,9 మండలాల ఎంపీడీవోలు , ఏపీఎంలు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ అసెంబ్లీ ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శిగా పట్ల చందు

### కేసముద్రం మండల ఉపాధ్యక్షులుగా యశ్వంత్ మండల ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్

కేసముద్రం, మార్చి 28, మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మెల్సీ,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూర్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇంచార్జ్ అక్షయ్ లక్రే, ఎన్ ఎస్ యు ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ మహబూబాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా పట్ల చందు, కేసముద్రం మండల ఉపాధ్యక్షులుగా బి.యశ్వంత్ (చింటు), ప్రధాన కార్యదర్శిగా చీకటి ప్రశాంత్ గౌడ్ లను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎన్ ఎస్ యు ఐ మానుకోట జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా పట్ల చందు, యశ్వంత్,ప్రశాంత్ మాట్లాడుతూ.. తమ నియమకానికి సహకరించిన డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి, జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్ తో పాటు తమ నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.









## విద్యుత్ ఘాతానికి గురైన బాలుడు

వాజేడు మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని చింతూరు గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురైన సంఘటన చోటు చేసుకుంది స్థానికుల కథనం ప్రకారం మొక్కజొన్న చేనుకు అడవి జంతువుల వస్తున్నాయని ఉద్దేశంతో చేను చుట్టూ విద్యుత్ తీగలను అమర్చి ఉంచుతున్న నేపథ్యంలో అటుగా గోదావరి ఇసుక ర్యాంపుకు ఇసుక తోలకానికి వెళ్తున్న ఇట్టెం అభినయ్ 18 మూత్ర విసర్జనకు వెళ్ళి ఆ కంచకు తాకడంతో విద్యుత్ ఘాతానికి లోనయ్యాడు ఆ విషయాన్ని గ్రహించిన తోటి స్నేహితుడు తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో హుటా హుటిన వెళ్లిన తల్లిదండ్రులు అతనిని బయటికి తీసి పరిస్థితి విషమించడంతో వరంగల్ హాస్పిటల్ కి తరలించారు



## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం





డోర్నకల్(సీరోల్) మార్చ్ 28: మేజర్ న్యూస్ (సూర్య): మండల పరిధిలోని రూప్లతండా గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేయనున్నా నాభి శిల బొడ్రాయి,ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించే జీవ ధ్వజస్తంభ స్థాపన మహోత్సవానికి అంకురార్పణ,ప్రత్యేక పూజలు చేసిన స్థానిక తండా వాసులు, ఎంపిటిసిబోజ్యానాయక్.. తండాప్రజలు అందరూ తోచిన చందాలు, అందరి ఆర్థిక సహాయసహకారాలతో కార్యక్రమం దిగ్విజయంగా పూర్తవ్వాలని తండాప్రజలు,పశుసంపద ఆరోగ్యంగా ఉండాలని పాడిపంటలకు లోటు లేకుండా చూడలని గ్రామ దేవతలను ప్రార్థించినట్లు తెలిపారు.

## టెట్ ఆన్ లైన్ ఫీజును పెంచడం నిరుద్యోగుల పై పెను భారం

### ఏఐఎఫ్ డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): టెట్ ఆన్ లైన్ ఫీజును పెంచడం నిరుద్యోగుల పై పెను భారంగా ఉందని ఏఐఎఫ్ డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏఐఎఫ్ డిఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ (టీచర్ ఎలిజిబులిటీ టెస్టు) పరీక్ష ఫీజును అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెను భారం పడుతున్నదని అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క పేపర్ రాస్తే రూ. 200 ఉండేదిని రెండు పేపర్లకు కలిపి రూ. 400 ఉండేదని కాని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క పేపర్ కి రూ. 1 వెయ్యి, రెండు పేపర్లకి రూ. 2 వేలకు పెంచడం వలన పేద మధ్యతరగతి నిరుద్యోగుల పై అధిక ఆర్థిక భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగాల పేరిట నోటిఫికేషన్ లు ఇవ్వడంతో చాలామంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో వేలాది రూపాయల ఫీజులు కట్టి కోచింగ్ లు తీసుకొని ప్రభుత్వ అసమర్థత వల్ల పేపర్ లీకేజీలు, అవకతవకలు చేసి నిరుద్యోగులను మోసం చేసిందనిఅన్నారు. నిరుద్యోగులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పరిస్థితులను అర్థం చేసుకొని ఆన్ లైన్ టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని పాత పద్ధతిలోనే పరీక్ష ఫీజు విధానాన్ని కొనసాగించాలని లేదంటే పరీక్ష ఫీజును ఫ్రీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ నమోదులో మొదటి స్థానంలో నిలవాలి

**జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి**

**ఓటర్ అవగాహన పై సైకిల్ ర్యాలీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 28 (మేజర్ న్యూస్): పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ నమోదులో  ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలవాలని, 100 శాతం ఓటింగ్ జరగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ ,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి  జిల్లా అధికారులు, యువత ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం నుంచి గట్టమ్మ దేవాలయం వరకు స్వీప్ అధ్వర్యంలో ఓటర్ అగాహన పై సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ములుగు జిల్లా  100 శాతం ఓటింగ్ తో మొదటి స్థానంలో నిలిచేలా జిల్లాలోని ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పండుగ వాతావరణంలో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని , పోలింగ్ శాతం పెంపొందించడం కోసం జిల్లాలో అన్ని గ్రామలలో ఓటు హక్కు పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా 18 సంవత్సరాల నిండిన కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని సత్తా చాటాల అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని దాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పోలింగ్ రోజు ఏక్కడికి వెళ్లకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. నిష్పక్షపాతొగా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ ర్యాలీలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, జిల్లా స్వీప్ నోడల్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్ చిన్నారులు , యువతతో కలిసి సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ములుగు కలెక్టరేట్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ ఘట్టమ్మ దేవాలయం వరకు సైకిల్ తొక్కుతూ ర్యాలీ పూర్తి చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న చిన్నారులతో యువతతో ఓటర్ అవగాహనపై , ప్రజాస్వామ్యం , ఓటు హక్కు విలువలపై మాట్లాడారు. రాబోయే తరాలలో 18 సంవత్సరాలు నిండిన అనంతరం మీరు ఓటర్స్ గా నమోదు చేసుకోవాలని ఓటు హక్కుతో దేశం భవిష్యత్తును నిర్ణయించవచ్చని నేటి బాలలే రేపటి పౌరులని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్



మహేందర్ జి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిపిఎం సతీష్, డిసిఓ సర్దార్ సింగ్, స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్ , చిన్నారులు, యువ ఓటర్స్, తదితరులు పాల్గొన్నారు.






## ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు

# వాహనాల విస్తృత తనిఖీలు

**అక్రమ మద్యం డబ్బు**

**బంగారం ఆధారాలు లేని వాటికోసం**



తొర్రూర్ మార్చ్ 28 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ ఖమ్మం తిరుమలగిరి మూడు కూడళ్ల సెంటరు పాయింట్లో గల పాల కేంద్రం దగ్గర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎస్ ఎస్ టి టీం ఆధ్వర్యంలో ప్రతి వెహికల్ ను తనిఖీ చేస్తున్నారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరు పెట్టి పరిస్థితిలో ఎక్కువ మొత్తంలో నగదు గాని బంగారం గాని తరలించవద్దని తెలిపినారు. తనికి అధికార బృందానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరినారు.

## ఆర్‌బిఐ నినాదాల పోటీలో రాష్ట్ర స్థాయి

# ప్రథమ స్థానం పొందిన ఉప్పరపల్లి విద్యార్థి




**విద్యార్థి ఆకాష్, గైడ్ టీచర్  మమతలను**

**అభినందించిన డిఈఓ వాసంతి, ఉపాధ్యాయులు**

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్):  ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా (ఆర్ బిఐ) ఆన్ లైన్ వేదికగా నిర్వహించిన  నినాదాల పోటీలలో మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వెలిదె ఆకాష్ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారని వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.జయలు తెలిపారు.రూ.4వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందుకోనున్నట్లు  తెలిపారు. రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం  పొందిన విద్యార్థి ఆకాష్, గైడ్ టీచర్ మమతలను జిల్లా విద్యాశాఖాధికారిని డి.వాసంతి ఫోన్ ద్వారా అభినందించారు. వ్యాసం, నినాదాలు, పోస్టర్ మూడు విభాగాలలో మార్చి మొదటి వారంలో జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించగా వ్యాసరచన, నినాదాలు రెండు విభాగాలలో ఉప్పరపల్లి విద్యార్థులు విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలలో ఆన్ లైన్ వేదికగా పాల్గొన్నారని గురువారం ప్రకటించిన ఫలితాలలో నినాదాల పోటీలో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు జయ హర్షం వ్యక్తం చేశారు. రాత్రికి రాత్రే నేను మిలియనీరుగా మారుతే ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను? అనే అంశంపై ఎనిమిదో తరగతి విద్యార్థి బి. కీర్తన జిల్లాస్థాయి విజేతగా నిలిచి రూ.2వేల నగదు బహుమతి అందుకుందని, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ కొండి మాధవి గైడ్ టీచర్ గా వ్యవహరించిందన్నారు. సేవింగ్ అండ్ పవర్ ఆఫ్ కాంపౌండింగ్ అనే అంశంపై నిర్వహించిన నినాదాల పోటీలలో వెలిదె ఆకాష్ వరంగల్ జిల్లా ప్రథమ స్థానంలో  నిలిచి రూ.2వేల నగదు బహుమతి అందుకున్నారని తెలుగు స్కూల్ అసిస్టెంట్ వేముల మమత గైడ్ టీచర్ గా వ్యవహరించిందన్నారు.

పాఠశాల విద్యార్థులు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో వివిధ రకాల పోటీలలో బహుమతులు సాధించడం పట్ల ప్రధానోపాధ్యా యురాలు జయ ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. విద్యార్థి ఆకాష్, గైడ్ టీచర్ మమత లను ప్రధానోపాధ్యాయురాలు జయతో పాటు ఉపాధ్యాయులు ఎస్ సునీత, రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, జి.సుందర్, కె. మాధవి టి.మురళి, బి.రవీందర్, కె.మోహన్ రావు, ఓ.కృష్ణ, రమేష్, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు అభినందించారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

## త్రాగునీరు సరఫరా కుసమ్మర్ ప్లాన్ రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి 28,మేజర్ న్యూస్(సూర్య): అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని,త్రాగునీరు సరఫరా కుసమ్మర్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. త్రాగునీటి సరఫరా వనరుల పై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి వనరులను ఉపయోగించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.





## సమ్మర్ యాక్షన్ ప్లాన్

జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్స్, మండల ప్రత్యేక అధికారులు కలిసి సమన్వయంతో ప్రణాళిక రూపొందించాలని, త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నచోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు,మున్సిపల్ పరిధిలోని వార్డులలో త్రాగునీటి సమస్య అధిగమించడానికి ఇతర త్రాగునీటి వనరులను వినియోగించుకోవాలని, సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డిపిఓ హరిప్రసాద్, జెడ్పి సీఈవో రమాదేవి, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, గ్రీడ్ కృష్ణారెడ్డి, సురేందర్, జిల్లా అధికారులు డీఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## అంగవైకల్య బాధితుడికి సీతక్క పరామర్శ

గోవిందరావుపేట, మార్చి 28 (మేజర్ న్యూస్ సూర్య): కోటగడ్డ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మల తుమ్మల బిక్షం రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని గురువారం మంత్రి సీతక్క పరామర్శించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రభ ఉమ్మడి జిల్లాల బ్యూరో తుమ్మల కృష్ణారెడ్డి సమీప బంధువైన ఉడుముల మెహర్రెడ్డి అంగవైకల్యంతో తో బాధపడు తుండగా మంత్రి సీతక్క పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# అరకోరగా సాగే అరపూట బళ్ళు




**ఏజెన్సీ ప్రాంతంలో బాధ్యత రాహిత్యంగా కొనసాగుతున్న పాఠశాలలు**

**పట్టించుకోని సంబంధిత జిల్లా అధికారులు**

**అంధకారంలో విద్యార్థుల భావిత్యం**

**అంతర్ మదనంలో విద్యార్థుల తల్లిదండ్రులు**

**పంతుళ్ల పనితీరుపై మండిపడ్డ గ్రామస్తులు**

బయ్యారం మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయుల పనితీరు రోజు రోజుకి అడుగంటుందని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇలాగే కొనసాగితే వారి భవిష్యత్తు అంధకారంలోకి పడుతుందని భయ ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఇసుకమీది (కొమ్మవరం) ప్రభుత్వ పాఠశాలలో సుమారు 20 మంది విద్యార్థిణి విద్యార్థులకు గాను ఒక ప్రధాన ఉపాధ్యాయుడు మరొక టీచర్ విధులు నిర్వహిస్తున్నారు.ఇస్క మీది ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుల లక్ష్మణ్, ఉపాధ్యాయుడు నరసింహారావు తరచూ గంట ఆలస్యం రావడం, గంట ముందే పోవడం జరుగుతుందని స్థానికంగా గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయం తెలుసుకున్న స్థానిక విలేకరులు ఇస్క మీది పాఠశాలపై ఆరా తీయగా ఆ పాఠశాల పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం మరియు బయ్యారం మండలానికి చివరి గ్రామం కావడంతో అక్కడ విధులు నిర్వహించడానికి ఉపాధ్యాయులు నిరాకరించడం వలన ప్రధానోపాధ్యాయుడుగా ఉన్న లక్ష్మణ్ ఇటు సింగిల్ టీచర్ గా విద్యార్థుల పై అటు పాఠశాల రిపోర్ట్స్ పై పూర్తి బాధ్యతలు నిర్వహించలేక ఇబ్బంది పడుతుండనే ఉద్దేశంతో పక్క మండలమైన గంగారం నుండి నరసింహారావు అనే ఉపాధ్యాయుని కొంత కాలం క్రితం డిప్యూటేషన్ పై ఇస్క మీది (కొమ్మవరం) ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులుగా తీసుకున్నారు. ఇదిలా ఉండగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఉపాధ్యాయుడు లక్ష్మణ్ గత కొన్ని రోజులుగా సుద్ద రేవు పాఠశాలకు డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారని సమాచారం ఇచ్చారు. అంతేకాదు నరసింహారావు అనే ఉపాధ్యాయుడు గురువారం నాడు బాధ్యత రాహిత్యంగా వ్యవహరించాడని ఉదయం పాఠశాల సమయంలో విధి నిర్వహణలో ఉండవలసిన ఉపాధ్యాయుడు తనకు వేరే కాల్ వచ్చిందని ఏదో పని ఉందని చెప్పి హడావుడిగా 11 గంటలకు వెళ్లిపోయాడని చెప్పడంతో స్థానిక విలేకరులు ఆ విషయంపై ఉపాధ్యాయుడు నరసింహారావుని వివరణ అడగ్గా నన్ను గ్రామస్తులు బ్రతిమలాడితే డిప్యూటేషన్ పై ఆ పాఠశాలకు వచ్చానని, నాకు మధ్యలో వెళ్లే హక్కు ఉందని, నాది అసలు గంగారం మండల పరిధని, మీరెవరు మధ్యలో జోక్యం చేసుకోవడానికని,మీకు ఏదైనా ఇబ్బంది ఉంటే మాపై అధికారులు, డీఈవో, డిడి, ఎంఈఓ కి ఫిర్యాదు చేసుకోండని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చాడు ఆ మహానుభావుడు.

ఇలాంటి వైఖరి కల ఉపాధ్యాయుడు ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులానేలా తీర్చదిద్దుతారోనని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు... ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి పంతులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సీఐ



గోవిందరావుపేట, మార్చి 28 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని 10వ తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం పస్రా సీఐ శంకర్, ఎస్సై అచ్చ కమలాకర్లు పరిశీలించారు. మండలంలోని పసర జిల్లా పరిషత్ పాఠశాలలో, గోవిందరావుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవ తరగతి పరీక్షలను నిర్వహిస్తున్నారు. గురువారం పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీసు అధికారులు పరీక్షలు జరుగుతున్న తీరును అధికారం అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి మాస్ కాపీ జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ విధించామని, మండలంలో పరీక్షలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఈ సందర్భంగా పోలీసులు వివరించారు

## బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా ముసరగాని వినయ్ కుమార్



ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 28 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరిగాయి. ములుగు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలక్షన్స్ లో భాగంగా అధ్యక్షులుగా మసరగాని వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు బజారు శ్యాంప్రసాద్, జనరల్ సెక్రెటరీ కన్నోజు సునీల్ కుమార్, జాయింట్ సెక్రెటరీ రాధారపు శ్రీనివాస్, బి రామ్ సింగ్, లేడీ జాయింట్ సెక్రెటరీ మేకల మానస, ట్రెజరర్ బానోతు స్వామి దాస్, కల్చరల్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ ఓరుగంటి రాజేందర్, ఈసీ మెంబర్స్ బల్ల ప్రతాప్, కొడపాక సుస్మిత, నవత, డి సంజీవ, మేకల అశోక్, మాజీ అధ్యక్షులు వై నర్సిరెడ్డి, బి చంద్రయ్య, వేణుగోపాల చారి, ఎక్స్ అఫీషియో మెంబర్స్ గా ఎన్నికైనారు. ఎన్నిక అనంతరం బార్ సభ్యులు అందరూ సమిష్టిగా బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఎన్నికైన సభ్యులు బార్ మెంబర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపినారు.

## సిపిఎం నేత కుటుంబాన్ని

# పరామర్శించిన సీతక్క



గోవిందరావుపేట, మార్చి 28 (మేజర్ న్యూస్ సూర్య): సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి తండ్రి బిక్షం రెడ్డి ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి సీతక్క పరామర్శించారు. సీతక్క వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ, చింత క్రాంతి, దాసరి సుధాకర్, కుటుంబ సభ్యులు తుమ్మల కృష్ణారెడ్డి, తుమ్మల సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు

## వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో

## చలివేంద్రం ఏర్పాటు

### రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సాంబశివ రెడ్డి




మంగపేట, మార్చి 28, సూర్య(మేజర్ న్యూస్):నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలోని రైతు భవనంలో శీతల చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ టాస్కోఫోర్స్ కమిటీ చైర్మన్ నాశిరెడ్డి సాంబశివరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శీతల చలివేంద్రం కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా సరిహద్దు జంట గ్రామాలైన ఆకినేపల్లి మల్లారం టీ కొత్తగూడెం ప్రజలు ఈ శీతల చలి వేంద్రం కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం లో ట్రస్ట్ డైరెక్టర్ నాసిరెడ్డి భార్గవ్ రెడ్డి, నాగిరెడ్డి అచ్చమ్మ, కృష్ణారెడ్డి, పాడి దామోదర్ రెడ్డి, దాట్ల శ్రీనివాసరాజు, కాట్రగడ్డ రవీంద్రనాథ్ స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ములుగు పోలీస్ స్టేషన్లో ఆకస్మికతనికి చేసిన ఎస్పీ

### ములుగు పట్టణంలో ఎన్నికల

### ప్రవర్తన నియమావళి అమలు తీరుపై ఆరా

### ఎన్నికల నియమావళి కచ్చితంగా

### పాటించాలని ఎస్పీ శబరిష్ ఆదేశం

ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 28 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని ములుగు పోలీస్ స్టేషన్ ను శబరిష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల తేదీలు ప్రకటించడంతో రాష్ట్రంలో, జిల్లాలలో ఎన్నికల ప్రక్రియ






జోరు అందుకుంది. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి సాధించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించే లాగున స్థానిక స్టేషన్ హౌస్ అధికారులు చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ములుగు పోలీస్స్టేషన్లో గల అధికారులు, సిబ్బందిని పిలిచి వారికి ఎన్నికల ప్రవర్తన నియమావళి పట్ల మార్గదర్శకాలను దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున స్థానిక పోలీస్ స్టేషన్లో గల లైసెన్సు ఆయుధాలను ఆధీనంలోకి తీసుకోవాలని, బెల్ట్ షాపులను ముసివేయాలని తెలియచేసారు. ఎవరైనా రూల్స్ కు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఇది అధికారులకు సైతం వర్తిస్తుందని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, స్థానిక సిఐ రంజిత్ కుమార్ ఎస్సు వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### వచ్చే పదేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి ఢోకా లేదు

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

శాయంపేట, మార్చి 28, సూర్య న్యూస్ : కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం శాయంపేట పరిధిలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుల తో పాటు సుమారు 200 మంది నాయ కులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యానారాయణ రావు మట్లాడుతూ వచ్చే పదేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీ కి ఢోకా లేదని చెప్పారు. రానున్న ఎన్నికలేవైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపు నిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వైన్స్ షాపులో కాలం చెల్లిన బీర్ల అమ్మకాలపై చర్యలేవి...!

### 25 రోజులు గడుస్తున్నా

### చర్యలు తీసుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

### నర్సంపేట ఎక్సైజ్ శాఖ అధికారుల

### పనితీరు పై పలు విమర్శలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): వైన్స్ షాపులో కాలం చెల్లిన బీర్ల అమ్మకాలు చేపట్టినా ఎక్సైజ్ శాఖ అధికారులు సంబంధిత వైన్స్ షాపు నిర్వాహకుల పై ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదు. దీంతో నర్సంపేట ఎక్సైజ్ శాఖ అధికారుల పని తీరు పై పలు విమర్శలు లేవనెత్తుతున్నాయి. వైన్స్ షాపు నిర్వాహకులు నెల నెల అందించే మామూళ్లకు అలవాటు పడి వైన్స్ షాపు నిర్వాహకులను చూసి చూడనట్లుగా వదిలివేస్తున్నారనే ఆరోపణలు బహటంగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... చెన్నారావుపేట మండల కేంద్రంలోని భద్రకాళి వైన్స్ లో చెన్నారావుపేట గ్రామానికి చెందిన కొంతమంది మద్యం ప్రియులు ఈనెల 3 తేదీన ఐదు బడ్వైజర్ బీర్లను కొనుగోలు చేశారు. వాటిమీద తేదీలను పరిశీలించగా కాలం చెల్లి ఉన్నాయి.




దీంతో మద్యం ప్రియులు వైన్స్ షాపు నిర్వాహకులతో గొడవకు దిగారు. కాలం చెల్లిన బీర్లను ఎలా అమ్మకాలు చేపడుతున్నారని కాలం చెల్లిన బీర్లను అమ్మకాలు చేపడుతూ మద్యం ప్రియుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతారా..! అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మద్యం ప్రియులు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఆయన వెంటనే తన సిబ్బందితో భద్రకాళి వైన్స్ షాపుకు చేరుకొని కాలం చెల్లిన ఐదు బడ్వైజర్ బీర్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం ప్రియులకు మరో ఐదు కాలం చెల్లని బీర్లను అందించారు. వెంటనే కాలం చెల్లిన బీర్ల అమ్మకాల పై విచారణ చేపడతామని విచారణ చేపట్టిన అనంతరం వైన్స్ షాపు నిర్వాహకుల పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయారు. కాని ఈ సంఘటన జరిగి 25 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు వైన్స్ షాపు నిర్వాహకుల పై తగిన చర్యలు తీసుకోలేదని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. మద్యం షాపు నిర్వాహకుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని కాలం చెల్లిన బీర్ల అమ్మకాల పై విచారణ చేపట్టకుండానే వదిలి వేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ జిల్లా ఉన్నత శాఖ అధికారులు కాలం చెల్లిన బీర్లు ఎక్కడి నుండి వచ్చాయి... వైన్స్ షాపులో అమ్మకాలు ఎలా చేపడుతున్నారో... పూర్తిస్థాయిలో విచారణ జరిపి వైన్స్ షాపు నిర్వాహకుల పై తగిన చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు, పలువురు కోరుతున్నారు. లేకుంటే ఈ విషయం పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేస్తామని మద్యం ప్రియులు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 28, మేజర్ న్యూస్: జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారంహనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో యాసంగి 2023–24 సంవత్సరంలో ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులు, ధాన్యం కొనుగోళ్లను చేపట్టే మహిళా సమాఖ్య సంఘాల ప్రతినిధులు, ధాన్యం తరలించేందుకు సంబంధించిన లారీ ఓనర్ల సంఘం, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీన జిల్లాలోని ప్రతి మండలంలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై శిక్షణ కార్యక్రమం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏప్రిల్, మే నెలల్లో అన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో తాగునీటి సౌకర్యంతో పాటు వైద్య సదుపాయం అందుబాటులో ఉండేవిధంగా విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నీడ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 146 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం



కొనుగోలు చేపట్టనున్నట్లు తెలిపారు. శుభ్రం చేసిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని రైతులకు సూచించారు. ఏ రోజు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అదేరోజు నమోదు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఐదు రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కానున్నాయని అన్నారు. కల్లాల వద్దనే ధాన్యం ఆరబోసుకునే విధంగా రైతులకు తెలియజేయాలన్నారు. ధాన్యం లో తేమ శాతం లేకుండా చూసుకోవాలన్నారు. వేసవికాలం దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, డీఆర్డీఓ నాగ పద్మజ, పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, జిల్లా సహకార అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి రవీందర్ సింగ్, ఏడీఏ దామోదర్ రెడ్డి, ఏసిఎస్ఓ నరసింహారావు, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి కస్టమ్ మిల్లింగ్ రైస్( సిఎంఆర్) లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయడంపై రైస్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మిల్లర్లు రోజువారి లక్ష్యాన్ని పూర్తి చేస్తేనే నిర్దేశించిన గడువు వరకు సీఎంఆర్ ను పూర్తి చేయవచ్చునని అన్నారు. సీఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారని పేర్కొన్నారు. సీఎంఆర్ లక్ష్యాన్ని పెండింగ్లో లేకుండా చూసుకోవాలని మిల్లర్లకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని వివిధ రైస్ మిల్లుల యజమానులను నిర్దేశిత సీఎంఆర్ కెపాసిటీ, దానిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని వివరాలను జిల్లా కలెక్టర్ రైస్ మిల్లుల యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎఫ్. సీ. ఐ. వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. డీఎస్ఓ వసంతలక్ష్మి, డిఎం మహేందర్, ఏసీఎస్ఓ కే వై ఎల్ నరసింహారావు, సివిల్ సప్లై డీటీలు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

---

## శ్రీ భద్రకాళి దేవాలయ హుండీ ఆదాయం 39.33 లక్షలు

### 387 అమెరికా డాలర్లు, 30 ఇంగ్లాండ్ పౌండ్స్ , 31 మలేషియా రిజ్గేట్స్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 28, మేజర్ న్యూస్ : వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీభద్రకాళి దేవాలయ హుండీ ఆదాయం 39 లక్షల 33 వేల 240 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి తెలిపారు. గురు వారం హుండీ విప్పి లెక్కించగా 39 లక్షల 33 వేల 240 రూపాయల ఆదాయం సమ కూరినట్లు చెప్పారు. ఆదాయయాన్ని దేవాలయంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమ చేసినట్లు తెలిపారు. హుండీలో 387 అమెరికా డాలర్లు, 30 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ పౌండ్స్ , 31 మలేషియా రిజ్గేట్స్ లభించినట్లు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ కార్యాలయ పరిశీలకులు ఎం. అనిల్ కుమార్ పర్యేవేక్షించారు. వెంకటేశ్వర సేవ సమితి కి చెందిన 100 మంది సభ్యులు , దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు , దేవాలయ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి తెలిపారు.



---

## జర్నలిస్ట్ కుటుంబానికి చేయూత

### టియుడబ్ల్యూజే(ఐజేయు) మరిపెడ మండలశాఖ అద్వర్యంలో ఆర్థిక సహాయం



మరిపెడ,మార్చి28,మేజర్ న్యూస్(సూర్య): సీనియర్ జర్నలిస్టు, టీయూ డబ్ల్యూజే (ఐజేయు) ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధి కారిగా సుధీర్ఘ కాలం సేవలు అందించిన ఎం సుధాకర్ రావు కుటుంబానికి మహబూబాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయు) శాఖ సూచన మేరకు మరిపెడ మండలశాఖ తరుపున రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ ఆర్థిక సహాయాన్ని ఐజేయు సీనియర్ నాయకులు దాసరి క్రిష్ణారెడ్డి, టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ లు సుధాకర్ రావు కుటుంబ సభ్యులకు హనుమకొండ లోని వారి స్వగృహంలో అందజేశారు.ఈ సందర్భంగా దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు సహాయం చేయడంలో మహబూబాబాద్ జిల్లాశాఖ అనేక సందర్భాల్లో తన ప్రత్యేకత ను, మంచితనాన్ని చాటుకుందన్నారు.ఉమ్మడి జిల్లాకోశాధికారిగా జర్నలిస్ట్ లకు సేవలందించిన సుధాకర్ మరణించిన ఆయననుగుర్తుంచుకొని )టియుడబ్ల్యూజే(ఐజేయు) మరిపెడ మండలశాఖ రూ.10వేల ఆర్థికసహాయాన్ని పంపించడం అభినందనీ యమన్నారు.ఆపదలో, అవసరంలో ఉన్న జర్నలిస్ట్ లకు మేమున్నాం అని భరోసానిస్తున్న మహబూబాబాద్ టియు డబ్ల్యూ జే(ఐజేయు) యూనిట్ ను, మరిపెడ మండలశాఖను ఐజేయు నాయకులు దాసరి కృష్ణారెడ్డి, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ లు ప్రశంసించారు.

---



## ఆపదలో ఆదుకునే నేస్తం కౌన్సిలర్ పూర్ణ చారి

పరకాల , సూర్య , మార్చి 28, మేజర్ న్యూస్: పరకాల పట్టణనికి చెందిన తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆపదలో ఉంటే ఆదుకునేందుకు ముందు ఉంటాడు. పరకాల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు మాదారం కాలనీకి చెందిన సూదమల్ల స్వప్న, 20 వార్డుకు చెందిన బండారు కన్నయ్య ఇటీవల మృతిచెందిగా వారి కుటుంబాలకు గురువారం పరకాల పట్టణ తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి బియ్యంతో పాటు ఆర్థిక సాయం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు . ఎవరైనా ఆపదలో ఉంటే ఆదుకునే ఆపద్బాంధవుడు పూర్ణచారని పరకాల ప్రజలు అభినందించారు.



# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

## కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 28 మేజర్ న్యూస్: 45 వేల ఎకరాల అదనపు ఆయకట్టు స్థిరీకరణకు చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మందిరం, ఎర్ర చెరువులను గోదావరి జలాలతో నింపి అక్కడి నుండి 12 చెరువులకు జలాలను అందించి సాగు నీరు అందించే ప్రక్రియపై రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, మెగా కంపెనీ అధికారులతో సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ మహాదేవపూర్ మండలం, బీర సాగర్ వద్ద గోదావరి నుండి చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు నీటిని తరలించేందుకు కాలువ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఒకటి నుండి మందిరం, చెరువు, ఎర్ర చెరువుల నుండి కొత్త చెరువు, గారేపల్లి చెరువు, ఎల్లపూర్, పోలారం, కొత్తపల్లి తండా, కొత్తపల్లి చెరువు, రుద్రారం చెరువు, ధన్వాడ చెరువు, ఆదివారం పేట చెరువు, గుమ్మలపల్లి చెరువు, వీరాపూర్ చెరువులకు గూడూర్ చెరువులకు నీరు అందించడం ద్వారా 45 వేల ఏకరాలు అనదంగా సాగులోకి వస్తుందని తెలిపారు. మహాదేవపురం వద్ద మందిరం చెరువుకు పైపు లైను వేసేందుకు అడ్డంకిగా ఉన్న 19 గుంటల స్థల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బీరసాగర్ వద్ద గోదావరి నుండి పంప్ హౌస్ కు నీళ్లు మళ్ళించడానికి చేపట్టనున్న పనులు 2 నెలల్లో పూర్తి చేయాలని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేసేందుకు ఆర్థికపరమైన ప్రణాళికలు చాలా ముఖ్యమని అన్నారు. పనుల్లో ఎలాంటి ఆటంకాలు, అడ్డంకులు రాకుండా చర్యలు చేపట్టాలని, మెగా అధికారులు వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గారేపల్లి వద్ద చేపట్టిన విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులను మే నెలాఖరులోగా పూర్తి చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి చేసేందుకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఎలాంటి జాప్యం జరుగకుండా సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాలు ప్రారంభమైతే పనులు పూర్తి చేయడానికి ఆటంకం కలుగుతుందని అందువల్ల మే 20వ తేదీ వరకు నిర్దేశించిన లక్ష్యం మేర పనులు పూర్తి చేయాలన్నారు. జరుగుతున్న పనులపై ప్రతి రోజు నివేదికలు అందచేయాలని తెలిపారు. మందిరం, ఎర్ర చెరువులు బలోపేతం చేసేందుకు అవసరమైన నిధులు అలాగే భూ సేకరణ ప్రక్రియకు



ప్రతి పాదనలు అందచేయాలని అన్నారు. పంట కాలువలు నిర్మాణానికి అవసరమైన. భూమి కొరకు భూ సేకరణ ప్రక్రియ చేపట్టేందుకు ప్రతి పాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అలాగే గత సంవత్సరం వర్షాలకు దెబ్బతిన్న గూడూరు, వీరాపురం, రుద్రారం చెరువు మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ ఈ లు యాదగిరి, తిరుపతి, విద్యుత్ శాఖ ఎస్ మల్చుర్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 29 ,మేజర్ న్యూస్: వేసవి కాలం ముగిసేంత వరకూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో ఎక్కడకూడా ఏ చిన్న సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పై గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారులు, ఎంపిడివోలు, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లాకు చెందిన అన్నీ మండలాల్లోని గ్రామాలలో తాగునీటికి సంబంధించి బోర్లు, బావులు, చేతి పంపులు, మిషన్ భగీరథ నీటి సరఫరా,మోటార్లు, పైపులైన్ల మరమ్మతులపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సరఫరా కి సంబంధించి అధికారులు వేసవికాలం ముగిసేంత వరకు ప్రతిరోజు సమస్యల పరిష్కారానికి సమీక్ష నిర్వహించాలన్నారు. తాగునీటి సరఫరా కి సంబంధించి అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించి వివిధ దశల్లో పురోగతిలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జడ్పీ సీఈవో విద్యాలత, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, డి ఆర్ డి ఓ నాగ పద్మజ, మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం, ఆర్డబ్ల్యూఎస్ డిఈలు సునీత, శ్వేత తదితరులతో పాటు ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ నాగులమ్మ సుంకు పండగ



మొదటి పేజీ తరువాయి..

వరి ధాన్యం తో సుంకు కార్యక్రమాన్ని రాత్రి 11.45 నిమిషాలకు చేశారు. సుంకు పండగ లో సాంప్రదాయక ఆదివాసీ థింసా నృత్యాలు అలరించాయి. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యం





లో నిర్వహించగా, పూజారులు , వడ్డెలు బాడిశ నాగరమేష్, మడకం లక్ష్మయ్య, సోడి సత్యం , మూయబోయిన శివ, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కోర్స శ్రీకాంత్, చౌలం భవానీ, కట్టం సమ్మక్క, తుర్స చిన్నాబ్బాయి, సోడి శ్రీను, ఇర్ప రామకృష్ణ, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపరావు, ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి, మడకం రాజేశ్వర్ రావు, కోర్స ముసలయ్య, కారం సాంబయ్య, మడకం రమేష్, కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం,ఇనుగుర్తి, నెల్లికుదురు మండలాలలో

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన



**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,తహసీల్దార్ కార్యాలయల ఆకస్మిక తనిఖీ**

**పదవ తరగతి పరీక్ష కేంద్రాల సందర్శన**

**ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

కేసముద్రం,మార్చి 28, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు మండలాలలో ఆకస్మికంగా పర్యటించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆయా మండలాలలో త్రాగునీటి వనరులు, పదవ తరగతి పరీక్షలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు, తహసీల్దార్ కార్యాలయల పనితీరు తదితర అంశాలపై ఆకస్మిక పర్యటనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి వనరులను ఉపయోగించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. జడ్పీఎస్ఎస్ కేసముద్రం విలేజ్, కోమటిపల్లి, హైస్కూల్ లో జరుగుతు న్న పదవ తరగతి పరీక్షల సరళిని పరిశీలించారు. కేసముద్రం,ఇనుగుర్తి, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించా లని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.నెల్లికుదురు కేజీబీవీ ని సందర్శించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావర ణంలో విద్యాబోధనలు అందించేందుకు సౌకర్యా లు కల్పించాలని సంబంధి త అధ్యాపకులను ఆదేశించారు.కేసముద్రం, నెల్లికుదురు,ఇనుగుర్తి తహసీల్దార్ కార్యాలయా లను సందర్శించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజలకు సత్వర సేవలు అందించాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్,రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. రానున్న వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తం గా ప్రజలకు త్రాగునీరు అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుందని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిపిఓ హరిప్రసాద్, కేసముద్రం మండల తహసీల్దార్ దామోదర్, నెల్లికుదురు మండల తహసీల్దార్ రాజు తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.





## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

### పెద్ది సుదర్శన్ రెడ్డి



ఖానాపూర్ మర్చి 28, సూర్య న్యూస్ : నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి, వారి తో పాటు ఒడిసిఎంస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ అశోక్ నగర్ గ్రామానికి చెందినటువంటి,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు,కాత్రావుల మల్లికాంబ రమేష్ యాదవ్ దంపతుల కుమారుడి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖానాపూర్ మండల్ వైస్ ఎంపీపీ రామ సహాయం ఉమాఉపేందర్ రెడ్డి , మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముచ్చ యాదగిరి రావు, బిఆర్ఎస్ పార్టీ, సీనియర్ నాయకులు పిన్నపురెడ్డి తిరుపతి రెడ్డి , దేశ బోయిన కొమురయ్య, కర్ర రమేష్, ఉల్లెంగుల శ్రీనివాస్,గోవిందు రవి , ముద్దంగుల సంపత్,గోవిందు రాంబాబు, ఉడుగుల రాజు యాదవ్, లోకపేల్లి కుమార్, ఉడుగుల విష్ణు, నోముల నరేష్ దేవేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంఘం వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులుగా జీవన్, రమేష్ బాబు

వరంగల్ లీగల్: మార్చి 28 :మేజర్ న్యూస్ (సూర్య) ప్రజాస్వామ్య యుతంగా, రహస్య బ్యాలెట్ విధానం ద్వారా ఆద్యంతం రసవత్తరంగా సాగిన వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల ఎన్నికలలో వరంగల్ జిల్లా న్యాయవాద సంఘానికి కిల వరంగల్ కు చెందిన న్యాయవాది తీగల జీవన్ గౌడ్ అధ్యక్షులుగా ఎన్నిక కాగా, హనుమకొండ జిల్లా న్యాయవాద సంఘ అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది మాతంగి రమేష్ బాబు ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లాకు సంబంధించిన న్యాయవాద సంఘం ఆఫీసు బేరర్ల వివరాలు ఇలా ఉన్నాయి. ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ముదస్సిర్ అహ్మద్ ఖయ్యూమి, ఉపాధ్యక్షులుగా సుదర్శన్, మహిళ సంయుక్త కార్యదర్శిగా న్యాయవాది కే గోపికరాణి, స్పోర్ట్స్ కల్చరల్ సంయుక్త కార్యదర్శిగా వెంకటరమణ, లైబ్రరీ కార్యదర్శిగా పి మురళి కుమార్ ఎన్నికయ్యారు. అలాగే హనుమకొండ జిల్లా న్యాయవాద సంఘం ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది లడే రమేష్, ఉపాధ్యక్షులుగా పోషిని రవీందర్, కోశాధికారిగా గుల్ల సదానందం, స్పోరట్స్ కల్చరల్ కార్యదర్శిగా చిరంజీవి, మహిళ సంయుక్త కార్యదర్శిగా జంగ స్వప్న ఎన్నిక కాగా ,న్యాయవాది మంద విజేందర్ పటేల్ సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా, అలాగే లైబ్రరీ సంయుక్త కార్యదర్శిగా సంపత్ కుమార్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికైన కార్యవర్గం ఇలా ఉంది. మహిళ కార్యవర్గ సభ్యురాలిగా రమాదేవి ఎన్నికయ్యారు. అలాగే న్యాయవాదులు అచ్యుత్ కుమార్, రిత్విక్ కుమార్ ఎం సుహాస్, అనిల్ లాల్ నాయక్ లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరంతా ఏడాది కాలం పాటు పదవుల్లో ఉంటారు. హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాది టి రవీందర్రావు సహ న్యాయవాదులు వ్యవహరించారు.










# మాస్టర్ ట్రైనర్ల పాత్ర కీలకం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 28, మేజర్ న్యూస్: ఎన్నికల విధులలో పాల్గొనే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణకు సంబంధించిన అన్ని నియమ నిబంధనలను గురించి మాస్టర్ ట్రైనర్లు క్షుణ్ణంగా తెలియజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మాస్టర్ ట్రైనర్లకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంలో మాస్టర్ ట్రైనర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పోలింగ్ జరిగే రోజున ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల బాధ్యతలు కీలకం కనుక మాక్ పోల్ మొదలుకొని పోలింగ్ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేంతవరకు ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండే విధంగా శిక్షణ కార్యక్రమాలలో మాస్టర్ ట్రైనర్లు తెలియజేయాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ స్థానం పరిధిలోని ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు హనుమకొండలోని చైతన్య డిగ్రీ కళాశాలలో మార్చి 31, ఏప్రిల్ 1, 2 తేదీల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఏప్రిల్ 1, 2 తేదీల్లో పరకాల లోని పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో జిల్లాలోని రెండు నియోజకవర్గాలైన వరంగల్ పశ్చిమ,పరకాలలో కొన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించినట్లు తెలిపారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రెండు నియోజకవర్గాలలోని అన్నీ పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రోజున వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 దరఖాస్తు పత్రంతో పాటు ఓటరు గుర్తింపు (ఎపిక్)కార్డు జిరాక్స్ ను జతపరచాలని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ నిర్వహణలో అధికారులు పాటించాల్సిన నియమ నిబంధనల గురించి మాస్టర్ ట్రైనర్లకు భాస్కర్ రెడ్డి, తదితరులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్ , హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ నారాయణ, డిఇఓ డాక్టర్ అబ్దుల్ హై, మాస్టర్ ట్రైనర్లు సుధాకర్ రెడ్డి , కుమార్, నరేందర్ రెడ్డి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలి

## హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ శ్రేణులు



హనుమకొండ టౌన్, మార్చి28, మెజర్ న్యూస్: రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటి ఆర్ ను అరెస్ట్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని హన్మకొండ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గత మూడు రోజుల నుండి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నిరాదారామైన ఆరోపణలు చేస్తున్నందుకు నిరసనగా గురువారం హనుమకొండలో టి పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి హన్మకొండ ఎస్.హెచ్.ఓ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 2500 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ దగ్గర, బిల్డర్స్ దగ్గర వసూలు చేసి డిల్లి కి పంపించాడని లేని పోనీ అబద్దాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యక్తిగతంగా మాట్లాడుతూ వారి పరువుకు భంగం కలిగించే విధంగా మాట్లాడుతున్న కేటీఆర్ ను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రాజాలి, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, సయ్యద్ రాజాలి, బంక సంపత్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తోట వెంకట రాజ్ కుమార్, లీగల్ సెల్ నాయకులూ తొగరు జగన్ మోహన్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అలువల కార్తిక్ , జిల్లా ఎన్.ఎస్. యు ఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎస్. కుమార్ యాదవ్, గాండ్ల స్రవంతి, మంద రాకేశ్, బంక రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితం జీవించడానికే

## ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, చైల్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఎస్ఐ తహేర్ బాబాతో కలిసి కరపత్రాల ఆవిష్కరణ




మరిపెడ,మార్చి28,మేజర్ న్యూస్(సూర్య): జీవితం జీవించడానికే నని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురై నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, చైల్ వెల్ఫేర్ కమిటీ మెంబర్- డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు.

మరిపెడ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన ఆత్మహత్యల పై జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకు పోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. మరిపెడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ తహేర్ బాబా మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మందిని కాపాడటొ అభినందనీయమని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారిచే ఎన్ని కష్టాలు వచ్చినా ఎదిరిస్తామని, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్.ఐ.గంగ్ర సంతోష్ ,ఆరోగ్య మిత్ర సంస్థ సూరత్, ప్రతినిధి చలమల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.